ప్రెస్ నోట్

# వర్సిటీలో మూడేళ్ల లా కోర్సుకు
# ఈ నెల 23న స్పాట్ అడ్మిషన్‌లు

**ఎచ్చెర్ల ,మార్చి 17,2023:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో మూడేళ్ల లా కోర్సులో ప్రవేశానికి ఈనెల 23 న స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహిస్తున్నామని వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు తెలిపారు. వర్సిటీలో లా కోర్సుకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు వచ్చిన తరువాత, ఉన్నత విద్యామండలి డాక్టర్ బి.ఆర్.ఎ.యులో మూడేళ్ల లా కోర్సులో స్పాట్ అడ్మిసన్‌లకు అనుమతి ఇచ్చిందన్నారు. లాసెట్ 2022లో ర్యాంక్ పొందిన అభ్యర్ధులు ఈ స్పాట్ అడ్మిషన్‌లకు ధరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కన్వీనర్ కోటాలో అడ్మిషన్ పొందని అభ్యర్ధులు స్పాట్ అడ్మిషన్‌కు హజరుకావచ్చని అన్నారు. మూడేళ్ల లా కోర్సులో చేరేందుకు ఆసక్తి గల అభ్యర్ధులు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ **http://www.brau.edu.in/** నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకొని 23 వతేదీన వర్సిటీలో జరిగే స్పాట్ అడ్మిషన్‌లకు హజరుకావాలన్నారు. లా సెట్ అడ్మిషన్ నిబంధన మేరకు దరఖాస్తు ఫారంకు సంబంధిత సర్టిఫికేట్‌లను జతచేయాలన్నారు. అభ్యర్ధులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్‌లతో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీలను తీసుకురావాలన్నారు. స్పాట్ అడ్మిషన్‌కు వచ్చే వారు 1000 రూపాయల ప్రొసెసింగ్ ఫీజు చెల్లించాలని, అడ్మిషన్ పొందాక వర్సిటీ నిర్ధేశించిన ట్యూషన్ ఫీజు చెల్లించాల్సి వుంటుందన్నారు. స్పాట్ అడ్మిషన్‌లకు ప్రభుత్వం ఇచ్చే ఫీజు రాయితీలు వర్తించవని అన్నారు. వర్సిటీలో లా కోర్సులో అడ్మిషన్‌లు పొందగోరే అభ్యర్ధులు పూర్తి వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఆయన సూచించారు.

కోర్డినేటర్, మీడియా రిలేషన్స్ విభాగం
డాక్టర్ బి ఆర్ ఎ యు, శ్రీకాకుళం